RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 212 పేజీలు:08 ఆదివారం18జనవరి2026



# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవర్నైనా కలుస్తా...

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

**ప్రజా గొంతుక డెస్క్** మీరు మంజూరు చేసిన ప్రాజెక్టు జిల్లాలో ఒక్కటైనా ఉందా? అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సంగబండ పగలగొట్టేందుకు రూ.10 కోట్లు కూడా ఇవ్వలేదు. గత పాలకులు పదేళ్లు పాలమూరుకు అన్యాయం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించమంటే ముఖం చాటేశారు. త్వరలోనే తెలంగాణకు ఐఐఎం కోసం ఎంపీ డీకే అరుణతో కలిసి ప్రధాని మోదీని కలుస్తాం.. ఐఐఎంను కూడా పాలమూరులోనే పెడతాం.. "మా ఎంపీ డీకే అరుణను ఓడించాలని నేను 14 మీటింగులు పెట్టిన.. కానీ ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవు.. పాలమూరు అభివృద్ధికి కలిసి పోతాం. విమర్శలు వస్తుంటాయిదేశ ప్రధానిగా మోదీని అభివృద్ధి కోసం కలుస్తాం.. ఎన్నికలప్పుడు బరాబర్ కొట్లాడతాం. వరుస ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ వారిని గెలిపించండి. అందరం కలిసి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాయితం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వరినైనా కలస్తా. పైరలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు.



# సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం

**ప్రజా గొంతుక డెస్క్** సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారుహైదరాబాద్ -సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.సికింద్రాబాద్‌లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు





## మేడారం మహాజాతర ట్రస్ట్

# బోర్డు ఏర్పాటు..

ప్రజా గొంతుక డెస్క్ మేడారం ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ గా తాడ్వాయి మండలానికి చెందిన ఇర్ప సుకన్య సునీల్ దొర ప్రమాణ స్వీకారం చేశారు. చైర్ పర్సన్ తో పాటు 15 మంది డైరెక్టర్లతో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క ప్రమాణ స్వీకారం చేయించారు.జాతర పూర్తయ్యేంత వరకే ట్రస్ట్ బోర్డు ఉనికిలో ఉంటుంది. ఈ నెల 28 నుంచి 31వ తేదీ మధ్య జరిగే జాతర ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసింది.




# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

ప్రజా గొంతుక డెస్క్ కాకినాడలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్లాంటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు మన రాష్ట్రంలో ఏర్పాటు కావడం సంతోషకరం అన్నారు.ఏఎం గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టును ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు తెలిపారు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చామని చెప్పారు

# ప్రజలు తగిన బుద్ధి చెప్పారు..



**ప్రజా గొంతుక డెస్క్** ముంబైలో శివసేన (ఠాక్రే వర్గం) ప్రాబల్యం తగ్గి, బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడంపై ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనవిజయానికి కారకులైన ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. 'నన్ను దూషించి, నా ఇల్లు కూల్చివేసి, మహారాష్ట్ర విడిచి వెళ్లాలని బెదిరించిన వారిని రాష్ట్ర ప్రజలే బహిష్కరించారు. అహంకారులు, మహిళా వ్యతిరేకులకు 'జనతా జనార్దనులే' వారి స్థానం ఏమిటో చూపించారు' అని కంగనా ఘాటుగా విమర్శించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం18
జనవరి2026

# సిఈఐఆర్ ద్వారా ఫోన్ గుర్తించి బాధితునికి అందజేసిన ఎస్ఐ.




ప్రజా గొంతుక (జనవరి 17) కాల్వ శ్రీరాంపూర్ : పోగొట్టుకున్న ఫోన్,జజు×= పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి తిరిగి అందజేసిన ఎస్సై.కాల్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రానికి చెందిన చెప్పాల సదయ్య అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోగా, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేయగా,పోలీస్ వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి,ఫోన్ గుర్తించి ఫిర్యాదుదారుడు సధయ్య కు అందజేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోను ఎవరైనా పోగొట్టుకున్న యెడల జజు×= పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, తద్వారా ఫోన్ తిరిగి పొందవచ్చునని ఎస్ఐ సూచించారు.

# లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి : బీజేపీ జాతీయ నాయకులు మంగ్య నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఎస్టీ లంబాడా (బంజారా) సమాజానికి ప్రభుత్వ పరంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు మంగ్య నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గణనీయమైన జనాభా ఉన్నప్పటికీ లంబాడా సమాజానికి ఇప్పటివరకు మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం లభించకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఎస్టీ లంబాడా వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి కేటాయించి రాజకీయ, పరిపాలనాపరంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లంబాడా ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అభయహస్తం పేరుతో ప్రకటించిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్పొరేషన్ ద్వారా లంబాడా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు.గత ప్రభుత్వం ఎన్.టీ.ఆర్ స్టేడియం వద్ద బంజారాలకు కేటాయించిన భూమిలో సంత్ సేవాలాల్ ఆలయం, ఆత్మగౌరవ భవనం నిర్మించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి బంజారా సమాజాన్ని మోసం చేయకుండా మాటలతో కాదు, కార్యాచరణతో తమ చిత్తశుద్ధిని నిరూపించాలని హితవు పలికారు.మద్ది మడుగులో సంత్ సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ స్వాగతిస్తున్నట్లు మంగ్య నాయక్ తెలిపారు. అయితే విగ్రహ ప్రతిష్టతోనే సరిపోదని, సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా బంజారా సమాజానికి సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా సంపూర్ణ న్యాయం జరగాల్సిందేనన్నారు. సేవాలాల్ జయంతిని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించి ప్రతి నియోజకవర్గానికి రూ.10 లక్షల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.బంజారా సమాజానికి ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీజేపీ తరఫున పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉద్యమ స్థాయిలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు ఇ.శ్రీను నాయక్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చందులాల్ చౌహాన్, ముదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ మోడల్ స్కూల్లో 6 నుంచి

## 10 తరగతుల కోసం దరఖాస్తు స్వీకరణ.

ప్రజా గొంతుక (జనవరి 17 ) కాల్వ శ్రీరాంపూర్ : మండలంలోని మల్యాల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి గాను,6వ తరగతి ప్రవేశల కు అలాగే 07, నుండి 10 తరగతులో ఖాళీ సీట్ల భర్తీ కోసం, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించునట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనుముల పోచయ్య ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల కోసం ఆన్ లైన్ లో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదని వారు తెలిపారు. దరఖాస్తు ఫీజులు ఓ సి విద్యార్థులకు 200రూపాయలు, బిసి, ఎస్ సి, ఎస్ టి, పి, డబ్ల్యూ, డి, అలాగే ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 125 రూపాయల తో ఆన్లైన్ దరఖాస్తు కోసం లిప్ట్రజూం:7/స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఙఅ.లిఅను వెబ్ సైట్ లో సందర్శించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# జీవో 98 తక్షణమే రద్దు చేయాలి



గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 1730 ఏళ్ల ప్రతిపాదనగా ఉన్నటువంటి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 26మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం పూర్తిగా ఏజన్సీ మండలం. ఈ మండలంలో సుమారుగా 90 శాతం జనాభా వర్షాధార వ్యవసాయముపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో అత్యధిక శాతం గిరిజనులు, పెద రైతులు, కూలీలు వున్నారు. ఈ మండలంలో రైతులు చిన్నచిన్న చెరువులు, కుంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఎన్నోరకాల నీటి సౌకర్యము ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నప్పటికి, పాలకుల నిర్లక్ష్యము వలన ఈ ప్రాంతము నిరంతరం తీవ్ర అన్యాయానికి గురవుతుంది. మా ఏజన్సీ మండల ప్రాంతానికి గత పాలకులు సీతారామ ప్రాజెక్ట్ (రోళ్ళపాడు రిజర్వాయర్) ఏర్పాటు చేసి అక్కడి నుండి టేకులపల్లి, ఇల్లందు, గార్ల , బయ్యారం, కారెపల్లి, కామేపల్లి డోర్నకల్ మండలాల బీడు భూములకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు నీరు అందించి మా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని వాగ్దానాలు చేసి, మాట తప్పి మా ప్రాంతానికినికి అన్యాయము చేస్తూ వచ్చారు. బయ్యారం చెరువును రిజర్వాయర్ చేస్తామని కూడా సీతారామ ప్రాజెక్ట్ డి పి రూలో పేర్కొన్నారు. పాలకులు మోసపూరిత హామీలు ఇచ్చి అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వము మున్నేరు నీటిని గార్ల మండలం నుండి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా పాలేరు చెరువుకు తరలించేందుకు 2025, మే 17 తారీఖున జీవో నెంబర్ 98 విడుదల చేస్తూ కాలువ నిర్మాణ పనులకు 162 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ జీవోతో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యము వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాంతముల సమానాభివృద్ధిని అభివృద్ధిని కోరుకోవడం లేదని స్పష్టమవుతుంది. పుష్కలంగా నీరు వుండి రెండు మూడు పంటలతో సస్యశ్యామలంగా ఉన్న పాలేరు ప్రాంతమునకు, నీటి కొరత ఉన్న గార్ల మండల భూములలో కాలువలు నిర్మించి వాటి ద్వార పుష్కలంగా నీరు ఉన్నటువంటి పాలేరుకు తరలించడము సరైంది కాదు. ఈ జీవో వచ్చిన వెంటనే ఈ జీవోను నిరసిస్తూ ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి ఇల్లందు శాసన సభ్యులు గౌరవ కోరం కనకయ్య గారి సమక్షంలో వినతి పత్రం కూడా అందజేశాము. అయిన ఫలితం లేదు. ఏజెన్సీ గిరిజన ప్రాంత భూముల్లో మున్నేరు - పాలేరు లింకు కాలువను త్రవ్వుతూ , ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు నీరు త్రాగు నీరు అందించకుండా అన్యాయానికి గురి చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభల ఆమోదం గాని, ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరపకుండా మున్నేరు - పాలేరు లింకు కెనాల్ ఏర్పాటుకు జీవోను ఇచ్చి అకస్మాత్తుగా గిరిజన రైతుల భూముల్లో సర్వేలు చేస్తూ గిరిజన ప్రజలను, గిరిజన రైతులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. తక్షణమే జీ.ఓ. నెం.98 ను రద్దు చేయాలి, దాని ద్వారా చేపట్టబోయే ఈ మున్నేరు పాలేరు లింకు కాలువను నిలిపివేయాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి నిర్మాణ అంచనా వ్యయం రూ.131,67.00 లక్షలతో (జీవో నం.1076 తేది.24.06.2009) మంజూరైంది. కానీ మున్నేరు ప్రాజెక్టును నిర్మించలేదు. కావున మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టి ఈ ప్రాంత భూములకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలి. సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా రోళ్ళపాడు రిజర్వాయర్ ఏర్పాటు చేసి అక్కడ నుండి టేకులపల్లి, ఇల్లందు, గార్ల, బయ్యారం, కారెపల్లి, కామేపల్లి డోర్నకల్ మండలాల బీడు భూములకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలి.ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి మా ప్రాంతానికి తగు న్యాయం చేసి మా జీవితాలకు భరోసా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నా



# సమ్మక్క--సారక్క గద్దె వద్ద జానపద పాట చిత్రీకరణ...

ఆహ్వానం మేరకు పాల్గొన్న ముల్కనూర్ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి...

ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని సమ్మక్క--సారక్క గద్దె వద్ద హుస్నాబాద్‌కు చెందిన జానపద కళాకారుల యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో శనివారం సమ్మక్క--సారక్కపై ఆధారిత జానపద పాట చిత్రీకరణ జరిగింది.ఈ జానపద పాట చిత్రీకరణలో కుమారి ప్రార్థన తన తోటి కళాకారులతో కలిసి నిత్య నృత్యాలతో భక్తులను అలరించారు. గిరిజన సంప్రదాయాలు, భక్తి భావం ఉట్టిపడేలా ఈ పాటను చిత్రీకరించారు.ఈ కార్యక్రమంలో కొరియోగ్రాఫర్ మనీ మైకేల్, కెమెరామెన్ కమలి పటేల్ తదితరులు పాల్గొన్నారు..




# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలి

ప్రజాగొంతుక మల్దకల్ జనవరి 17 ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి విలేకరులు తమ వంతు పాత్ర వహించి అభివృద్ధికి కృషి చేయాలని దేవాలయ చైర్మన్ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు తెలిపారు.శనివారం దేవాలయ ప్రాంగణంలో మల్దకల్ మండలానికి చెందిన విలేకరులను ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి స్వామివారి మోమెంటులు అందజేశారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ బ్రహ్మోత్సవాలు దేవాలయ బ్రహ్మోత్సవాలు వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా ఆయా దినపత్రికలలో ప్రముఖంగా ప్రచురించి దేవాలయ విశిష్టతను ప్రజలకు తెలిపారని అన్నారు.అపర తిరుపతిగా వెలసిల్లుతున్న మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రం భవిష్యత్తులో ఇంకా అనేకమంది భక్తులు సందర్శించి స్వామివారి కృప కటాక్షాలకు నోచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన జర్నలిస్టులతోపాటు చంద్రశేఖరరావు, తాటికుంట రామచంద్రారెడ్డి,బాబురావు,నరేందర్,వీరారెడ్డి దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# హాలియా మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా:
జనవరి:17నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు...

వార్డుల వారిగా వివరాలు
1.వార్డ్ - బిసి.జనరల్
2.వార్డ్ - జనరల్ మహిళా.
3.వార్డ్ - జనరల్ జనరల్.
4.వార్డ్ - జనరల్ మహిళా.
5.వార్డ్ - జనరల్ - మహిళా.
6.వార్డ్ - యస్.సి - జనరల్.
7.వార్డ్ - జనరల్ - జనరల్.
8.వార్డ్ - జనరల్ - మహిళా.
9.వార్డ్ - బిసి. - జనరల్.
10.వార్డ్ - బిసి. - మహిళా.
11.వార్డ్ - యస్.టి - జనరల్.
12.వార్డ్ - యస్.సి - మహిళా.

ఆదివారం18
జనవరి2026

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బీజేపీ నాయకుడు ఎల్లంకి సుధాకర్ ను పరామర్శించిన నాయకులు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు ఎల్లంకి సుధాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు ఈరోజు ఉదయం ఆయన నివాసానికి వెళ్లి సుధాకర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని నాయకులు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలోభాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు, మాజీ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొడ్డ ప్రభాకర్ రావు, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, 12వ వార్డు సభ్యులు పొన్నం కృష్ణయ్యపద్మావతి, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్ రావు, చీకటి వెంకటేశ్వర్లు, గొర్ల మోహన్ రెడ్డి, పెరసాని నరసింహారావు, చీకటి నాగేశ్వరరావు, బండి శ్రీను, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## అన్నారుగూడెంలో బ్యాంకు ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు.

హాజరైన మేనేజర్ వీరన్న, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ కేవీ..ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బ్యాంకు ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు శనివారం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీబీ మేనేజర్ వీరన్న, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు ఇన్సూరెన్స్ పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా 10 లక్షల పైన వర్తిస్తుందని సూచించారు. అనంతరం నాయకులు కొద్దిసేపు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు, మారెళ్ళ దేవేందర్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, బడ్డీ వెంకటయ్య, బొమ్మగాని రామనాథం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు సురేష్, నాగరాణి, శ్రీనివాస్ ఖాతాదారులు పాల్గొన్నారు.






## గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం

ప్రజాగొంతుక (పాపన్నపేట,జనవరి 17) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ క్రీడలు గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశమని పాపన్నపేట ఎంపీడీఓ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం పాపన్నపేటలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..ఈ పోటీల ద్వారా విద్యార్థుల లోని క్రీడా ప్రతిభను గుర్తించే అవకాశముందని,గ్రామాల లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్,రాజేందర్,నాగరాజు, రమేష్,రేణుక,కృష్ణకాంత్,మంగ నర్సింలు,అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## మహేశ్వరం మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. మా ప్రత్యేకతలు:ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యాబోధనఅర్హత, అనుభవం గల ఉపాధ్యాయ బృందంఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారంపదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్ (అభ్యాస దీపికలు)ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, మ్యాథ్స్ సబ్జెక్టులకు ప్రత్యేక ల్యాబ్ లు.విశాలమైన తరగతి గదులు, ఆటల మైదానం వందలాది పుస్తకాలతో విశాలమైన గ్రంథాలయండిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు స్కాలర్షిప్ లువిద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో శిక్షణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ప్రాతినిధ్యంసాంస్కృతిక కార్యక్రమాలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ రకాల పోటీల్లో విద్యార్థుల విజయాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి (అల్ రౌండ్ డెవలప్మెంట్) కోసం ఎల్లవేళలా కృషిముఖ్యమైన తేదీలు: ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం: 28.01.2026దరఖాస్తులకు చివరి తేది: 28.02.2026పరీక్ష తేది: 19.04.2026 ఆదివారంపరీక్ష జరుగు స్థలం: తెలంగాణ మోడల్ స్కూల్, మహేశ్వరం పరీక్షల సమయం: 6వ తరగతి -- ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 -- 10 తరగతులు: మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకుదరఖాస్తు ఫీజు: ఓసి విద్యార్థులకు రూ. 200బిసి/ ఎస్.సి/ఎస్టీ / వికలాంగులు / ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ. 125వెబ్ సైట్ ట్ట్రజూం:?/స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఉఖ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్ దరఖాస్తు చేయాలి. పై సమాచారాన్ని మీ పత్రికలో ప్రచురించాల్సిందిగా కోరుతున్నాం. గోపి,ప్రిన్సిపాల్తెలంగాణ మోడల్ స్కూల్మహేశ్వరం




## సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని
### రంగారెడ్డి జిల్లా పరిసరాల్లో నిర్మించాలి

తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ డిమాండ్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- బంజారా లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో 100 ఎకరాల విస్తీర్ణంలో, రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించాలని తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గత నెల నల్గొండ జిల్లా దేవరకొండలో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గంలోని మద్దిమడుగు వద్ద దేవాలయాన్ని నిర్మిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలోని సుమారు 50 లక్షల బంజారా లంబాడీలకు రవాణా సౌకర్యాలు సులభంగా ఉండేలా, కేంద్ర ప్రాంతంగా ఉన్న రంగారెడ్డి జిల్లా పరిసరాల్లో దేవాలయాన్ని నిర్మించడం సముచితమని వారు అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని లంబాడి ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే బంజారా లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌తో పాటు జగదంబా మాత దేవాలయాన్ని కూడా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, జనరల్ సెక్రటరీలు విజయ్ నాయక్, నరేష్ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, కోఆర్డినేటర్ చందులాల్ రాథోడ్, కాట్రావత్ దశరథం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## పోస్ట్ ఆఫీస్ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ సామాజిక కార్యకర్త వలిగొండ జనవరి 17 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపుగా 40 సంవత్సరాలు పైబడి ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తు వేయాలనుకోవడం నిర్ణయం మంచిది కాదని గ్రామంలో అనేకమంది వృద్ధులు వికలాంగులు పెన్షన్ దారులు చాలామంది ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆయన అన్నారు





## బోరుబావి మంజూరు చేయాలని కొలన్ హన్మంత్ రెడ్డి వినతిపత్రం

కుత్బుల్లాపూర్ బంగారం జనవరి 17 ( ప్రజా గొంతుక )శ్రీరామ్ నగర్ పరిధిలోని రోడమెస్త్రి నగర్--బి ఉన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని చర్చి ప్రతినిధులు కోరారు.చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో క్రమం తప్పకుండా ఆరాధన సేవలు, ప్రార్థన సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, అయితే ప్రస్తుతం చర్చి ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత నెలకొందని వారు వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రమై, చర్చి సభ్యులు, సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయడం ద్వారా చర్చి యొక్క ప్రాథమిక నీటి అవసరాలు తీరడమే కాకుండా సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 600 మందికి పైగా ప్రజలకు కూడా ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.వినతిని సానుకూలంగా స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి బోరుబావి మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్, అజయ్, బి.ప్రేమ్ దాస్, ఎం.నూకరాజు, ఎం.సుకుమార్, ఆర్.శంకర్, ఆర్.శివరాజ్, మల్లికార్జున, సాల్మన్, ఏసు, దేవదాస్, మరియాల మహేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకోల్ కేకే బస్తి లో సిసి రోడ్లు
### ప్రారంభించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని కల్వకోల్ గ్రామసంబంధిత అమ్మేటే గ్రామం కె. కె బస్తీ లో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మరియు మాజీ సర్పంచ్ థామస్ రెడ్డి ఆధ్వర్యంలో సీ. సీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క సీ. సీ రోడ్డు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, ఎర్ర భాను ప్రసాద్, బొజ్జం మల్లేష్ యాదవ్, బొజ్జం శ్రీనివాస్,గుడెపు కుమార్, బొజ్జం శివకుమార్ , కొండని శేఖర్ మరియు గ్రామ పెద్దలు ఆరడి వెంకటేష్ యాదవ్,గాదె శౌరెడ్డి,పల్లెర్ల ఆరోగ్య రెడ్డి,గాదె లూర్దు రెడ్డి,పల్లెర్ల రాజప రెడ్డి,తుమ్మ ప్రశాంత్ రెడ్డి,తుమ్మఇన్న రెడ్డి,గాదె వినోద్ రెడ్డి,గాదె బాల్ రెడ్డి,పల్లెర్ల చిన్నపు రెడ్డి బక్కని అశోక్, జగన్, కృష్ణ, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం18
జనవరి2026



# మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ అబశ్రీశ్రీ మండలం మున్నూరు కాపు సంఘం నెక్కొండ మండల అధ్యక్షులు మాదాసు రవి, కార్యదర్శి పడాల రవికుమార్, కోశాధికారి బొల్లం రాములు , ఆధ్వర్యంలో చిన్న కొర్పోల్ గ్రామంలో నూతన మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించారు చిన్న కొర్పోలు గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆత్మకూరి సతీష్, ఉపాధ్యక్షులు పడాల రాజు, పులి రంజిత్, కార్యదర్శి ఆత్మకూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు సారయ్య, కోశాధికారి గజ్జల గోపాల్, సహాయ కోశాధికారి ఆత్మకూరు సారంగపాణి, ఆర్గనైజర్ గజ్జల సంతోష్, సహాయ ఆర్గనైజర్ గజ్జెల సతీష్, కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు శ్రీనివాస్, ఆత్మకూరు శ్రీనివాస్ సాంబయ్య, పడాల రాజకుమార్, ఆత్మకూరు రాంబాబు, సలహాదారులు గై సంపత్, పులి రాజు, ఆడిటర్ గజ్జల సంపత్, నూతన కమిటీ సభ్యులుగా మండల సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల సంఘం అధ్యక్షులు మాదాసు రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంత కాలంగా కమిటీ లేనందున చిన్నచిన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఇక నుండి సంఘం కమిటీ సభ్యులందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటు ఐకమత్యంగా ముందుకు సాగాలని సూచించారు చిన్న కొర్పోలు గ్రామంలో అందరు ఐక్యతతో ఉంటు మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కూడా చేపట్టాలని అందరూ ఐకమత్యంతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని తెలిపారు అన్ని విషయాలలో ఎల్లప్పుడు మండల సంఘం మీకు తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు

## యంజాల నరసింహ యాదగిరి కుటుంబాలను
# పరామర్శించిన మందకృష్ణ మాదిగ



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల నరసింహ మరణ వార్త తెలుసుకున్న మందకృష్ణ మాదిగ నరసింహ ఇంటికి వచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రమేష్ మద్దిలేటి మాదిగ ఎస్.కె అఫ్జల్ జి ఆర్ దానయ్య వై శివకుమార్ జంగయ్య మహేందర్ ప్రవీణ్ యాదగిరి దర్శన్ రాకేష్ చిన్ని బి కుమార్ వెంకటేష్ సురేష్ ఆనంద్ మహేష్ కే శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# పోతారం గ్రామంలోఉచిత కంటి పరీక్షా శిబిరం.

గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ ఆధ్వర్యంలో, శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 17: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ పంచాయతీ వద్ద ఆక్సివిజన్ లేజర్ కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్, గ్రామ ఉప సర్పంచ్ ఇమ్మడి దుర్గమ్మ, వార్డు సభ్యులు మన్నే సురేష్, మంద యాదగిరి,సంకి శ్రీకాంత్ చెలిమెల పవన్ గౌడ్, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సుమారుగా గ్రామ ప్రజలు 50 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులను ఇవ్వడం జరిగింది. కంటికి సంబంధించిన ఆపరేషన్లకు హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యం నిర్వహిస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహ చారి,మల్లేష్ గౌడ్,పుట్ట కుమార్,తలారి శ్రీనివాస్,తలారి ప్రశాంత్,చిలిమేల రాకేష్ గౌడ్,వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేయడానికి బీహార్ కూలీలు అందుబాటులో కలరు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 17: మెదక్ జిల్లా.మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామంలో యాసంగి వరునట్లు వేగవంతంగా సాగుతున్నాయి స్థానిక కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు యూపీ బీహార్ కూలీలను ఆశ్రయిస్తున్నారు. పోతారం గ్రామానికి చెందిన మంచి సాయి, మంచి గిరీష్లు బీహార్ ఉత్తరప్రదేశ్ నుంచి కూలీలను తీసుకొని రావడం జరిగింది.ఎకరానికి 5500 చెల్లిస్తున్న రైతులు వరినట్లు వేయిస్తున్నారు. కావున రైతులు తమకు వరి నాట్లు వేయడానికి సంప్రదించండి.అని పోతారం సాయిరాం మంచి గిరీష్ లు కోరడం జరిగింది. సాంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9989757545,7075957293.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు.



హాజరైన జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కమలయ్య గారి సురేష్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 17 :మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కమల గారి సురేష్ ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారిజన్మదిన వేడుకల సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోతెలంగాణ రాజ్యాధికార పార్టీనాయకులు రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు హిమాపురం యాదగిరి గౌడ్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి రాములు ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్,నేతలు మండల యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్,చేగుంట మండల అధ్యక్షుడు సిద్ధ గౌడ్,ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్,వెల్దుర్తి మండల అధ్యక్షుడు దాస్ మరియు కార్యకర్తలుఅందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తాడ్వాయి, క్రికెట్ పోటీలలోవిజేతలు గా నిలిచినయువతకురవాణా శాఖ అధికారులు అభినందనలు

కామారెడ్డి/తాడ్వాయి. ప్రజాగొంతుక. ప్రతినిధి.ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు మాట్లాడుతు ??యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె మధుకర్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని యువతను ఉద్దేశించి వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొన్నారు.



# వగంగల్ డి సి ఓ చేతుల మీదుగా పిఏసిఎస్, ఎఫ్ ఎస్ సి ఎస్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పిఏసిఎస్, ఎఫ్ ఎస్ సి ఎస్ ఉద్యోగుల 2026 క్యాలెండర్ ఆవిష్కరణ గౌరవ వరంగల్ జిల్లా డిసిఓ శ్రీమతి శ్రీ ఎం ,నీరజ చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోడెం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల సురేష్, కోశాధికారి రాచమల్ల రమణాచారి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, కార్యదర్శి దామోదర్, మురళి, సదశివుడు, క్రాంతి, రమేష్, మురళి, ముఖ్య అతిథిగా ఈగ వెంకటేశ్వర్లు రవికిరణ్, రాజు, సోమశేఖర్, మేఘన, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ నుండి 4వసారిరామకోటి సంస్థకు భద్రాచలంలో చోటు



300కిలోల గోటి తలంబ్రాలు(వడ్లు) ఇవ్వనున్న భద్రాచల దేవస్థానం శ్రీరామనవమి నాడు భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటితో ఒలిచిన వడ్లను (గోటి తలంబ్రాలు) మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాలు దీక్షలో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సంస్థలు పోటీ పడగా అందులో మన తెలంగాణ నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు ముచ్చటగా నాలుగో సారి చోటు దక్కింది. శనివారం నాడు రామకోటి కార్యక్రమంలో ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ... గత 28 సంవత్సరాల నుండి రామ నామమే ప్రాణంగా భావించి ప్రతి భక్తునిచే రామ నామాన్ని లిఖింప జెపిస్తూ వారికి ముక్తి మార్గాన్ని చూపిస్తున్న విషయాన్ని గమనించిన భద్రాచల దేవస్థానం మా సంస్థకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల భక్తులు భక్తితో పాల్గొన్నారన్నారు. 2023 లో 20కిలోలు, 2024లో 150కిలోలు, 2025లో 250కిలోలు, ఇచ్చారని ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించి నందుకు గాను ఈ సంవత్సరం భక్తికి మెచ్చి 300కిలోల వడ్లను ఇస్తున్నారని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. త్వరలో భద్రాచలం వెళ్ళనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం దగ్గర తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్పని భీంరెడ్డి పాల్గొని ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు నివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్,పంచాయతీ సెక్రెటరీ, మండల ఇంచార్జ్ భాస్కర్ గౌడ్,జిల్లా పరిషత్ బండవెల్కిచెర్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శరత్ కృష్ణ,మరియు పుట్టపహాడ్ మహేందర్ బహదూర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు,జిల్లా కార్యదర్శి శంకర్,మండల ప్రధాన కార్యదర్శి అజ్మత్,మండల గౌరవ అధ్యక్షుడు రమేష్ మరియు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కుల్కచర్ల సర్పంచ్ అంజిలయ్య, పీరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య,ఘనపూర్ సర్పంచ్ రవీందర్ పవర్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,ఉప సర్పంచ్ విజయ్ కుమార్,యువ నాయకులు కుమ్మరి స్వామి, క్యాలెండర్ ప్రచురణకు సహాయం చేసిన వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,శ్రీనివాస్ ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు చేపట్టిన మహేశ్వరం ఏసిపి చంద్రశేఖర్




కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి మహేశ్వరం ఏసిపి చంద్రశేఖర్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో భాగంగా కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు మరియు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు.మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు దారి (రాంగ్ రూట్)లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హొమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు.అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజువల్ ఎయిడ్స్, పోస్టర్లు మరియు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని ట్రాఫిక్ ఏసీపీ. మహేశ్వరం. ఏ.చంద్రశేఖర్.. మరియు ఎస్ హెచ్ ఓ కందుకూరు పిఎస్ . సీతారాం మరియు ట్రాఫిక్ ఎస్ఐ పాండు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులపంపిణీ

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మండల వ్యాప్తంగా 22 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2552 రూపాయల విలువ గల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి పనిచేసే తల్లిదండ్రుల పిల్లల బాధ్యత మేం తీసుకుంటాం




గుమ్మడవెల్లి గ్రామంలో చిన్నారులను అడ్మిషన్ చేయించిన పాఠశాల యజమాన్యం (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో.. పాఠశాలలో నూతన అడ్మిషన్లతో ఉత్సాహ వాతావరణంగుమ్మడవల్లి:గ్రామంలోని ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో ఈరోజు నూతన అడ్మిషన్లతో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఏ.బి.ఐ. బ్రిక్స్ -- హజరత్ ఇటుక బట్టి యాజమాన్యం ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 19 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ పొందారు.అదేవిధంగా వీఎంబి -- సుమతి ఇటుక బట్టి యాజమాన్యం తరపున మరో 14 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ఈ విధంగా ఈరోజు ఒక్కరోజే మొత్తం 33 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో జాయిన్ కావడం విశేషం.ఇప్పటికే పాఠశాలలో ఉన్న 88 మంది విద్యార్థులతో కలిపి, నూతన అడ్మిషన్ల అనంతరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మానాయక్ మాట్లాడుతూ --"నూతనంగా విద్యార్థులు పాఠశాలలో చేరడం మా పాఠశాలపై గ్రామ ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ఇది మా ఉపాధ్యాయుల కృషికి, పాఠశాల అభివృద్ధికి మంచి సూచిక. రాబోయే రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. శ్రీకాంత్, విజయదుర్గ, భరత్ కుమార్, అహ్మద్ బీ పాల్గొని నూతనంగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించారు. అలాగే ఇటుక బట్టి యాజమాన్యం కూడా కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.నూతన అడ్మిషన్లతో ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో కొత్త ఉత్సాహం, ఉత్సవ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి సాధిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 18 న శ్రీ పురంధర దాసుల ఆరాధన ఉత్సవాలు



ప్రజాగొంతుక మల్దకల్ జనవరి 17ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులు శ్రీ పురందర దాసుల వారి ఆరాధన మహోత్సవాలు ఈనెల 18న జరుగుతాయని మల్దకల్ శ్రీ శేషదాసుల వంశీయులు దీరేంద్ర దాస్ తెలిపారు. శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో 18 ఉదయం గ్రామ ప్రదక్షణ, పురందరదాసుల విగ్రహానికి అభిషేకం, 12 గంటలకు రథోత్సవం ,ప్రవచనాలు ,తీర్థప్రసాద వితరణ ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వామి వారి సేవలో పాల్గొని తరించాలని ఆయన కోరారు.శ్రీ పురందరదాసుల వారి చరిత్ర.శ్రీ పురందరదాసు 1484 బి 1564 ప్రథమ కర్ణాటక సంగీత విద్వాంసులు. వాగ్గేయకారుడు.. కర్ణాటక సంగీత పితామహులు. ఇతడు రచించిన కీర్తనలు అన్ని విష్ణుమూర్తికి అంకితమిస్తూ పురందర విఠల తోనే అంతం చేశాడు. కొందరి అంచనా ప్రకారం దాసుల వారు 475,000 కీర్తనలు రచించారు. అయితే అందులో మనకు వెయ్యి మాత్రమే లభించాయి. పురందరదాసు కీర్తనలు చాలా పుస్తకాలు వెబ్సైట్లో ఉన్నాయి. దీనిలో ఇంచుమించు 225 బహుళ ప్రాచుర్యం పొందాయి. పురందరదాసు సంఘంలో అన్ని తరగతుల వారికి చెందిన కీర్తనలు రచించారు. ప్రతికీర్తన భాషాపరంగా సంగీత పరంగా అత్యంత విలువలు కలవుగా ప్రశంసించబడ్డాయి. కర్ణాటక సంగీత సాధనకు పురందర దాసు అనేక శాస్త్రీయ పద్ధతులు కనుగొనెను. ఏన్నో వందల సంవత్సరములు గడిచినా, ఈ నాటికి అవే పద్ధతులను సంగీత భోధనకు ఉపయోగించడం ఒక విషేశం. ఇతను కర్ణాటక సంగీతంలో ప్రధానమైన "రాగ మాయమాళవగౌళ" పద్ధతిని అవిష్కరించెను. ఇతర బోధనా పద్ధతులైన స్వరావళులు, జంట స్వరాలు, అలంకారాలు, లక్షణ గీతాలు, ప్రబంధాలు, యుగభోఘలు, దాటు వరసలు,గీతాలు, సూలదిలు, కృతులు వంటి ఆంశాలు కూడా కనుగొనెను. సాధరణ మానవులు కూడా అనువుగా పాడుకొనుటకు అనువైన జానపదులను కూడా రచించెను. పురందర దాసు ఒక వాగ్గేయకారుడు, సంగీత అధ్యయన వేత్త, కృతి కర్త. ఆందుకే అతన్ని "కర్ణాటక సంగీత పితామహా" అని పిలుస్తారు. కర్ణాటక సంగీతంలో మొదటి లాలి పాటను రచించి, శ్రుతులు కట్టినాడు.



# వరంగల్ సిపి ఆదేశాల మేరకుఅరైవ్ అలైవ్, రోడ్డు భద్రత అవగాహన

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గౌరవ వరంగల్ సిపి ఆదేశాల మేరకు అరైవ్ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఈ రోజు టి ఎస్ ఆర్ జె సి జూనియర్ కాలేజీలో రంగోలి కార్యక్రమం మరియు రోడ్డు భద్రత ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు ఇందులో కాలేజీకి సంబంధించిన ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి విద్యార్థులు, స్కూల్ ప్రిన్సిపాల్ స్కూల్ ,టీచర్లు, పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ఇందులో రంగోలిలో మొదటి బహుమతి మరియు ఎస్సే రైటింగ్ లో కూడా మొదటి బహుమతి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందజేశారు



# గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం.

అని తెలిపిన పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 17: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో ఉన్నటువంటి ప్రతి వాడ వాడ తిరుగుతూ గ్రామంలో ఉన్నటువంటి నీటి సమస్య గానీ, మోరీల సమస్యలు గానీ, ఇంకా గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలు గానీ ఏదైనా ఇబ్బందులు పడుతున్న స్వయంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుని సమస్య పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం గొప్ప నాయకుడు.శివంపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,వారితోపాటు సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ , ఉప సర్పంచ్ గొల్ల స్వామి వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి , పిల్లి మధు , యువ నాయకులు పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి , పిల్లి సుధాకర్ , పిల్లి కుమార్, గొల్ల మల్లేష్ , మరియు గ్రామ యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుంది.

# గార్ల మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన



గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 17బావిలో పడి చనిపోయిన పెండకట్ల అశోక్ గారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శగార్ల పంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేత...ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది- ఎమ్మెల్యే కనకయ్య 28 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 28లక్షల 3వేల రుపాయలు22 మంది సీఎంఆర్ లబ్ధిదారులకు 6,30,000 వేల రుపాయలుప్రజా ప్రభుత్వంచే ఆర్థిక చేయూతగార్ల మండల పర్యటనలు భాగంగా సీతంపేట గ్రామపంచాయతి వెంకన్నగూడెం గ్రామంకు చెందిన పెండకట్ల అశోక్ బావిలో పడి మరణించుగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకి అండగా ఉంటానని హామీ ఇచ్చి కార్యాలయంలో స్థానిక ఎమ్మార్వోఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులందరికీ చెక్కులను పంపిణీ చేసిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గార్ల మాజీ సొసైటి చైర్మెన్ వడ్లముడి దుర్గా ప్రసాద్ గార్ల మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకటరెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ భుక్యా నాగేశ్వరరావు, శంషాద్ బేగం, గార్ల సర్పంచ్ పార్వతిహతిరాం,పాషా సీతంపేట సర్పంచ్ వీర్య నాయక్, పలు గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం18 జనవరి2026

## గొల్లపల్లి మండలంలో క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట



జగిత్యాల జిల్లా జనవరి 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ గంగ రామ్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా పరిధిలో విద్యుత్తు స్తంభాలు వేయడం జరిగింది మండలంలో విద్యుత్తుపై అనేక మంది సమస్యలు తలెత్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు విద్యుత్తు శాఖ "ప్రజా బాట" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొన్ని సమస్యలు వివరించగా వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరగా పరిష్కరిస్తామని అన్నారు.విద్యుత్తుకు సంబంధించిన సమస్యలు ఉంటే మా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే మా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎలక్ట్రికల్ యాక్సిడెంట్లు జరుగుతున్నందున వాటిని నివారించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి అనేది వినియోగదారులకు పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ దుబ్బ రాజం ఏఎల్ఎం అనిల్ విద్యుత్ శాఖ సిబ్బంది సిరికొండ చంద్రశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఉలిగేపల్లి గ్రామంలో సీజన్ 2 క్రికెట్ లీగ్ నేడు ముగింపు

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లె గ్రామంలో సీజన్ 2 క్రికెట్ లీగ్ నేడు ముగింపు మరియు నిన్న జరిగిన ఫైనల్ మ్యాచ్ తో అత్యంత రసవంతంగా నిలిచింది ఫైనల్ కోర్లో సంజీవరావు కింగ్స్ జట్టు, గాడ్ ఆఫ్ హనుమాన్ జట్టుపై విజయం సాధించి సీజన్ చాంపియన్గా నిలిచింది. ఈ క్రికెట్ విజేతలకు సంజీవరాయ కింగ్స్ జట్టుకు ప్రధమ బహుమతి 10016/- రూపా యలు గ్రామ సర్పంచ్ కుమ్మరి లక్ష్మి తిప్పన్న అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్,జెసిబి నాగేష్, పోలీస్ తిమ్మప్ప,పి.రవి, కుమ్మరి తిమ్మప్ప,తిమ్మప్ప, మరియు గ్రామ పెద్దలు పాల్గొని జట్లను అభినందించారు. గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన, రిపోర్టర్ రాంబాబు ను పరామర్శించిన, యం ఆర్ పి యస్. మాజీ మండల అధ్యక్షుడు తలికముళ్ళ, దాస్:




సత్తుపల్లి జనవరి17 ప్రజా గొంతుక న్యూస్: ఇటీవల సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెలబ్రేషన్ పంక్షన్ హాలు వద్ద,బైక్ పై వస్తుండగా సత్తుపల్లి నుండి అతి వేగంగా వస్తున్న రేజర్ల గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివాసరావు కారు డీ కొనడంతో సత్తుపల్లి మన సాక్షి గొంతుక, దినపత్రిక రిపోర్టర్ నల్లశీటి రాంబాబు వెన్నుపూసకు కనిపించని బలమైన దెబ్బ తగిలి అక్కడిక్కడే కుప్ప కూలిపోగా అక్కడ ఉన్న కొందరు లేపి సత్తుపల్లి పట్టణంలోని రఘురామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి కి తీసుకెళ్ళిన విషయం పాఠకులకు విదితమే.అనంతరం ఖమ్మం నగరంలోని వేద ఆసుపత్రిలో వైద్యం తీసుకొని తిరిగి రాంబాబు మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో గల తన స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకొని,నల్లంటీ అశోక్,గోలమూడి శ్రీనివాసరావు, దేవయ్య, దాసు,కలసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత,పెద్దలు రేజర్ల గ్రామ వాసి సుబ్బారెడ్డి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని న్యాయం కోసం వేచి చూస్తున్నన్నారు.సుమారుగా మూడు నెలలపాటు, విశ్రాంతి తీసుకోవాలని కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## చెరువులో దూకి యువకదు ఆత్మ హోత్య.

శబ్దిపూర్ తండాల్లో యువకుడు ఆత్మహత్య కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి మండలం శబ్దిపూర్ తండాల్లో ఉదయం శబ్దిపూర్ తండాకు చెందిన మలవత్ సాయికుమార్ తండ్రి ప్రకాష్ వయసు 20 సంవత్సరాలు వృత్తి ప్రైవేట్ ఉద్యోగం అనువ్యక్తి ఉదయం కుటుంబంలో చిన్నపాటి గొడవ జరగగా, అతను మనస్థాపన చెంది శబ్దీపూర్ తాండ శివారులో గల పుల్చేరుకుంట లో దూకి ఆత్మహత్య చేసుకున్నా డు. వెంటనే తాండవాసులు అతన్ని నీటిలో నుంచి బయటకు తీయగా అప్పటికే మృతి చెందినాడు. మృతుడు యొక్క తల్లి అయిన లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. మృతునికి ఇంకా వివాహం కాలేదు దేవునిపల్లి ఎస్సై రంజిత్ భువనేశ్వర్ ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## నేతోనిపల్లి గ్రామంలో క్రికెట్ (టోర్నమెంట్)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతోనిపల్లి గ్రామంలో క్రికెట్ (టోర్నమెంట్ )సంక్రాంతి పండగను పురస్కరించుకొని రీజనల్ 5లో మొదటి బహుమతి రెడ్ చెల్లి గన్యా నాయక్ టీం కు గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయ కులు చేతులు మీదుగా 2016/- రూపా యలు అందజేశారు. మరియు రెండవ బహుమతి బి కే యం ఆర్ తిమ్మప్ప టీం సుధాకర్, 10 16/- రూపాయలు అంద జేశారు. వారు మాట్లాడుతూ.. క్రీడారంగం లో యువతను క్రీడలలో రాణించాలని అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ కనపరిచిన వాళ్లకు తప్పకుండా అభినందనలు ఉంటాయని విజేత బహుమతి కూడా ఉంటుందని ఆయన అన్నారు. క్రీడ రంగంలోనే కాదు ఇతర రంగాలలో కూడా యువత ముందు కెళ్లాలని సర్పంచ్ పద్మ వెంకట నాయ కులు ముందు భవిష్యత్తులో యువత రాణించాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల కు బి-ఫామ్ అందజేస్తాం



టీఆర్పీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి గట్టు మొగలయ్య ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి)ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు చేయడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూతెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం సాధించేందుకు, 'ఎవరికి అంతా వారికి అంత' అనే బలమైన నినాదంతో మన పార్టీ పుట్టింది. పోటీ చేయాలనే అభ్యర్థులు సంప్రదించవలసిన మా ఫోన్ నెంబర్ 9948964906 , మా పార్టీ అధిష్టానానికి పంపడం జరుగుతుంది. రాబోయే చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ బరిలో ఉంటుంది. పోటీ చేసే ప్రతి బీసీ బిడ్డకు పార్టీ తరపున బి-ఫామ్లు అందజేస్తాం. మన చౌటుప్పల్ మున్సిపాలిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి. మన పార్టీ గుర్తు అయిన 'కత్తెర' తో ఈ దోపిడీదారులను కట్ చేయాలి. అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలి. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అరూరి శివ కుమార్, సాయికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రం లో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

## భారత నవికదళనికి ఎంపికైన చెందోలి యువకుడు



జగిత్యాల జిల్లా జనవరి 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెందోలి గ్రామానికి చెందిన అంకతి తిరుపతి-సమత గార్ల కుమారుడు అంకతి నవీన్ భారత నవీక దళ సీనియర్ సెకండరీ రిక్రూట్మెంట్ ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో ఉద్యోగానికి ఎంపిక అవడం జరిగింది.ఒకవైపు కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తూనే దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఎన్సిసి లో చేరి భారత నావికాదళనికి సంబంధించిన పరీక్షలకు సాధన చేసి గత సంవత్సరంపరీక్ష రాసి శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేసుకోవడం జరిగింది..నవీన్ కి ఉద్యోగం రావడం పట్ల వారి తల్లి తండ్రులు స్నేహితులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.



## కామారెడ్డి జిల్లాలో మున్సిపాలిటీ/కార్పొరేషన్లలో రిజర్వేషన్లు ఖరారు. జిల్లా కలెక్టర్

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు.జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో కార్వాన్ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.

హాజరైన శివంపేట మండల మైనార్టీ నాయకులు షేక్ అలీ. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 17: మెదక్ జిల్లా.నర్సాపూర్ లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహీనుద్దీన్ సుడిగాలి పర్యటన నర్సాపూర్ మున్సిపల్ ఎలక్షన్ సందర్భంగా శనివారం నర్సాపూర్ ఎంఐఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇంచార్జ్ ముహమ్మద్ ఫేర్ హౌస్ టౌన్ అధ్యక్షులు ప్రకటించారు.జనరల్ బాడీని రెండు ఒకటి రెండు రోజుల్లో ప్రకటించి పార్టీ ఏర్పాటు చేస్తానని ఇచ్చారు మున్సిపల్ ఎలక్షన్లో 5 సీట్లకు పార్టీ పోటీ చేస్తుందని కార్వాన్ శాసనసభ్యులు కౌసర్ మోహినుద్దీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఇష్రాతలి సోఫీ, జిల్లా




మైనార్టీ నాయకులు శివంపేట మండల కేంద్రానికి చెందిన షేక్ అలీ, పాల్గొన్నారు.కార్వాన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు,అతీతంగా కలిసిమెలిసి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షాదబలి,అఫ్రోజ్,హైమద్,మొయిజుద్దీన్,సాజిద్ పాషా,మొహమ్మద్,అస్గర్ షేక్ అయాన్, సల్మాన్,మొహమ్మద్,ఫుర్ఖాన్ బాబు,కురేసి మహమ్మద్,ఫెరోజ్,రహీం, కురిసి రయాన్,రెహమాన్ పాల్గొన్నారు.

# మాతృదేవోభవ పితృదేవోభవ జన్మనిచ్చినందుకు రుణం తీర్చుకోవాలి కానిస్టేబుల్ కోడగంటి వెంకటేష్

తెలంగాణ ఉద్యమకారుడు కానిస్టేబుల్ కోడగంటి వెంకటేష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) లింగన్నపల్లి గ్రామంలో కొడగంటి బాలయ్య, అంజిలమ్మ జ్ఞాపకార్ధంగా గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న అందరిని ఘనంగా సన్మానం కొడగంటి వెంకటేష్ (కానిస్టేబుల్, తెలంగాణ ఉద్యమ కారుడు )మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ, ప్రవేట్ జాబులు, యావత ను, గ్రామ పెద్దలను చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం తల్లిదండ్రుల అవశ్యాకతను వివరిస్తూ ప్రతి ఒకరు,తల్లిదండ్రుల గౌరవించుకోవాలి. మాత్రుమూర్తి అంటేఆమె మనకు జీవితంలోనే మొదటి గురువు, ఆదరణ, ప్రేమ, మార్గదర్శనం ఇవ్వడంలో ఆమె పాత్ర అమూల్యం. తల్లి ప్రేమ, ఆమె త్యాగం, మరియు ఆమె ఇచ్చే మార్గనిర్దేశనం మన జీవితానికి బలమైన పునాది లాంటిది. తల్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గొప్ప మార్గదర్శక శక్తి., వారూ పిల్లల జీవితాల్లో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వాళ్లు పిల్లలకు మార్గనిర్దేశకులు, శ్రేయోభిలాషులు, ప్రేమను, భద్రతను అందించే వారు. అందుకే తల్లిదండ్రులు అంటే తల్లి మరియు తండ్రి, వారు మనకు జన్మనిచ్చి, ప్రేమ, సంరక్షణ, మార్గదర్శకత్వం అందించి, జీవితంలో ముందుకు నడిపించే దేవతలు వంటివారు. తల్లి ఆప్యాయత, తండ్రి ధైర్యం, విలువలను నేర్పించి, పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా కృషి చేస్తారు, అందుకే వారిని గౌరవించి, వారు మనకు ఈ ప్రపంచంలోకి రావడానికి కారణం, మనకు ప్రాణం పోసినవారు.అమ్మ పాలు, అమ్మ స్పర్శతో మొదలుకొని, వారు మనకు ఎల్లప్పుప్పుడు ప్రేమ, సాంత్వన అందిస్తారు. తండ్రి ధైర్యం, కష్టపడే తత్వం, నైతిక విలువలను నేర్పిస్తారు. తల్లి నేర్పిన త్యాగ భావం, ప్రేమను పెంపొందిస్తారు."మాతృదేవో భవ, పితృదేవో భవ" (తల్లి దైవంతో సమానం, తండ్రి దైవంతో సమానం) వంటి సూక్తులు వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయి.తల్లి దండ్రులు వారి కృషి, ప్రేమ వల్లే మనం మంచి వ్యక్తులుగా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.యువత నిర్మాణం అంటే భవిష్యత్తులో నాయకులుగా మారడానికి యువతను సిద్ధం చేసే ప్రక్రియ . యువత దశ అనేది ఒక నిర్మాణాత్మక యుగం, ఇది యువతను పెంచుతుంది మరియు జాతీయ అభివృద్ధికి అర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది.యువత అనేది సమాజంలో ఆశ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నం . యువత తమ ఉత్సాహం, శక్తి మరియు అభిరుచి ద్వారా సానుకూల మార్పును సృష్టించే శక్తిని కలిగి ఉంటారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అపారమైనది, ఎందుకంటే వారు కొత్త ఆలోచనలను తీసుకురాగలరు, సామాజిక దురాచారాలను సవాలు చేయగలరు మరియు సమానత్వం కోసం పనిచేయగలరు.ఇట్టి కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, అంజిలయ్య, శ్రీను గ్రామ పెద్దలు,, వివిధ పార్టీల యువకులు పాల్గొన్నారు









## బహిరంగ సభ విజయవంతం చేయాలనిబెలూన్లు ఎగురవేసిన సిపిఐ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, నగర కార్యదర్శి షేక్ జానిమియా 14,15వ డివిజన్ అల్లీపూరం కొత్తగూడెం ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఈరోజు శనివారం స్థానిక ఖమ్మం నగరం కొత్తగూడెం నందు సిపిఐ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరుతూ బెలూన్లు ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో నేడు ఆదివారం జరగబోయే భారీ ప్రజా ప్రదర్శన బహిరంగ సభకు 14,15వ డివిజన్లు మరియు ఖమ్మం నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం నగర వన్ టౌన్ ఏరియా కార్యదర్శి వరద నిర్వహించారు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాడుగుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ విడుదల.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని మున్సిపల్ రిజర్వేషన్ 12 వార్డులకు సంబంధించిన మరియు మున్సిపల్ చైర్మన్ గా ఎస్సీ మహిళగా ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఇందులో మొదటి వార్డుకు బీసీ మహిళగా, రెండో వార్డుకు ఎస్సీ మహిళగా, మూడో వార్డుకు జనరల్ మహిళ, జనరల్ మహిళ, ఐదో వార్డుకు జనరల్, ఆరో వార్డుకు ఎస్సీ జనరల్, ఏడవ వార్డుకు బీసీ జనరల్, 8వ వార్డుకు ఎస్టీ జనరల్, తొమ్మిదో వార్డుకు బీసీ జనరల్, పదో వార్డుకు జనరల్ మహిళ, పదకొండూవ వార్డుకు జనరల్, 12వ వార్డుకు జనరల్ మహిళ ఈ ప్రకటనతో చేర్యాల పట్టణంలోని ఆశావాదుల్లో ఎన్నికల ఉత్సాహం మొదలైనట్టుగా తెలుస్తుంది.



## నవలపూరి సర్పంచ్ ని సన్మానించిన వెలుగు శంకర్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు నల్గొండ జిల్లా నవలపురి సర్పంచ్ వెలుగు సైదులు ను తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలుగు శంకర్ శనివారం సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో బొల్లారం గ్రామం మాజి సర్పంచ్ కామల్ల నర్సింహా తరి రమేష్ కామల్ల ప్రసాద్ పామనగుండ్ల శేఖర్ తరి వెంకటయ్య అయితే రాజు రమేష్ తరి వీరయ్య చింతపల్లి సత్తనారి ప్రేమాకుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేరెళ్ల గ్రామానికి చెందిన వ్యక్తి కనబడుటలేదు

జగిత్యాల జిల్లా జనవరి 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం లో నేరెళ్ల గ్రామానికి చెందినమంద నరేష్ గౌడ్ తండ్రి సత్తయ్య వయస్సు 38 సంవత్సరాలు అతని వెంట హొండా షైన్ బండి ఉంది వారు శనివారం (11-01-2026) మధ్యాహ్నం నుంచి ఇప్పటివరకు కనిపించడం లేదు.అతను బైక్ పై వెళ్లిందని తెలిపారు ఇప్పటివరకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అన్నిచోట్ల వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదు. అతన్ని ఎవరైనా చూసినవారు గానీ, లేదా అతని బైక్ను ఎక్కడైనా గమనించినవారు గానీ దయచేసి ఆలస్యం చేయకుండా వెంటనే ఈ నంబర్కు సమాచారం



ఇవ్వగలరు.సంప్రదించవలసిన నెంబర్: 9676425972" మానవత్వంతో స్పందించండి – ఒక కుటుంబం ఆందోళనలో ఉంది బాధతో కూడిన విజ్ఞప్తి కుటుంబ సభ్యులు

## మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ఎన్నిక. ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజనుల మహా కుంభమేలా శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర 2026 మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇర్ప సుకన్య-సునీల్ దొర ఈరోజు మేడారం చైర్మన్ గా మంత్రివర్యులు



సీతక్కఈవోవీరాస్వామి.చేతులమీదుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.అలాగే మేడారం ట్రస్ట్ బోర్డు కన్నాయిగూడెం మండల డైరెక్టర్ గా శ్రీమతి జనగాం గంగలక్ష్మి-పోడెం రాణి మంత్రి వర్యులు సీతక్క కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ,అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జి జాడి రాంబాబు (సర్పంచ్) చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.అలాగే కన్నాయిగూడెం మండల డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన గంగలక్ష్మి – పోడెం రాణి. మండల అధ్యక్షులు ఎండీ,అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జి జాడి రాంబాబు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానంచిఅభినందనలుతెలియజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గంగలక్ష్మి పోడెం రాణి గార్లు మాట్లాడుతు మా డైరెక్టర్ పదవులకు సాకరించిన మంత్రివర్యులు సీతక్కకి డీసీపీ అధ్యక్షులు పైడకుల అశోక్ అన్నకి, చైర్మన్ ఇర్ప సుకన్య –సునిల్ కి యువనేత సూర్య గారికి మార్కెట్ కమిటీ ములుగు జిల్లా చైర్మన్ రేగా కళ్యాణి కి,మార్కెట్ కమిటీ మండల డైరెక్టర్ చేర్ప పగిడయ్య కి, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామ అధ్యక్షులకు యూత్ నాయకులకు మండల మహిళలకు సాకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు,తెలియజేస్తున్నాను. ప్రతీ ఒక్కరు శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మల జాతరకు ప్రతి ఒక్కరు వచ్చి భక్తి శ్రద్దలతో అమ్మవార్లని దర్శనం చేసుకొవాలని మండల ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా నాయకులు,యూత్ నాయకులు,సీనియర్నాయకులు,మహిళలు,తదితరులుపాల్గొన్నారు.

## తల్లి దండ్రుల జ్ఞాపకార్ధంగా గ్రామ ఉద్యోగస్థులకు సన్మానం

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని లింగన్నపల్లి గ్రామంలో కొడగంటి బాలయ్య,అంజిలమ్మ జ్ఞాపకార్ధంగా కొడగంటి వెంకటేష్ (కానిస్టేబుల్, తెలంగాణ ఉద్యమ కారుడు )మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి గ్రామ ప్రభుత్వ,ప్రవేట్ ఉద్యోగస్థులు,గ్రామ పెద్దలు,యువతను సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్



మండల అధ్యక్షులు అశోక్ కుమార్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రుల అవశ్యాకతను వివరిస్తూ ప్రతి ఒకరు తల్లిదండ్రుల గౌరవించుకోవాలి.మాత్రుమూర్తి అంటే ఆమె మనకు జీవితంలోనే మొదటి గురువు.ఆదరణ,ప్రేమ,మార్గదర్శనం ఇవ్వడంలో ఆమె పాత్ర అమూల్యం. తల్లి ప్రేమ,ఆమె త్యాగం,మరియు ఆమె ఇచ్చే మార్గనిర్దేశనం మన జీవితానికి బలమైన పునాది లాంటిది.మాతృ మూర్తి ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గొప్ప మార్గదర్శక శక్తి.వారూ పిల్లల జీవితాల్లో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు.వాళ్లు పిల్లలకు మార్గనిర్దేశకులు,శ్రేయోభిలాషులు,ప్రేమను,భద్రతను అందించే వారు.వారు మనకు జన్మనిచ్చి,ప్రేమ,సంరక్షణ,మార్గదర్శకత్వం అందించి,జీవితంలో ముందుకు నడిపించే దేవతలు వంటివారు.తల్లి ఆప్యాయత,తండ్రి ధైర్యం,విలువలను నేర్పించి,పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా కృషి చేస్తారు,అమ్మ పాలు, అమ్మ స్పర్శతో మొదలుకొని,వారు మనకు ఎల్లప్పుప్పుడు ప్రేమ,సాంత్వన అందిస్తారు.తండ్రి ధైర్యం,కష్టపడే తత్వం,నైతిక విలువలను నేర్పిస్తారు.తల్లి నేర్పిన త్యాగ భావం,ప్రేమను పెంపొందిస్తారు.మాతృదేవో భవ, పితృదేవో భవ (తల్లి దైవంతో సమానం, తండ్రి దైవంతో సమానం) వంటి సూక్తులు వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయి.తల్లి దండ్రులు వారి కృషి,ప్రేమ వల్లే మనం మంచి వ్యక్తులుగా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.యువత నిర్మాణం అంటే భవిష్యత్తులో నాయకులుగా మారడానికి యువతను సిద్ధం చేసే ప్రక్రియ.యువత దశ అనేది ఒక నిర్మాణాత్మక యుగం,ఇది యువతను పెంచుతుంది మరియు జాతీయ అభివృద్ధికి అర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది.యువత అనేది సమాజంలో ఆశ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నం.యువత తమ ఉత్సాహం,శక్తి మరియు అభిరుచి ద్వారా సానుకూల మార్పును సృష్టించే శక్తిని కలిగి ఉంటారు.దేశ నిర్మాణంలో యువత పాత్ర అపారమైనది,ఎందుకంటే వారు కొత్త ఆలోచనలను తీసుకురాగలరు,సామాజిక దురాచారాలను సవాలు చేయగలరు మరియు సమానత్వం కోసం పనిచేయగలరు అని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీను,గ్రామ సర్పంచ్ కిష్టమ్మ, ఉపసర్పంచ్ కొడగంటి యాదమ్మ,బిఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి,అశ్విన్ నాయక్,గుండెపు జనార్దన్,నర్ర శేఖర్,కొడగంటి కృష్ణయ్య,అంజిలయ్య,శ్రీను గ్రామ పెద్దలు,యువకులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

8

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం18 జనవరి2026

# మున్నేరు జల దోపిడి ఆపాలి



గార్ల బయ్యారం ప్రజాగొంతిక ప్రతినిధి జనవరి 17 అత్యంత కీలకమైన మున్నేరు పరీవాహక ప్రాంత రైతాంగ ప్రయోజనాలను ప్రక్కన బెట్టి, 5వ షెడ్యూల్ ప్రాంతాల హక్కులు, పెసా (గ్రాజుూూా) చట్టం ఉల్లంఘిస్తూ 10 టీఎంసీల మున్నేరు జలాలను "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు ద్వారా రెండు పంటలు పుష్కలంగా పండుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు చెరువుకు తరలించడం అన్యాయం, అక్రమం. మున్నేరు నీరు ఆ ప్రాంత ప్రజల జీవనాధారం. చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తూ ప్రాజెక్టులు చేపడితే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం నుండి ప్రవహిస్తూన్న మున్నేరుపై దుబ్బగూడెం - మద్దివంచ గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ నుండి మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ కాలువ) ప్రారంభించబడి గార్ల మండలంలోని బుద్ధారం సమీపంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాల్వకు అనుసంధానం చేయడం ద్వారా పాలేరు చెరువుకు 10 టీఎంసీల నీటిని తరలించనున్నారు. మే 17, 2025న మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణానికి 162.54 కోట్ల రూపాయల నిధులు మంజూరి చేస్తూ జీవో నెంబర్ 98ని ఖమ్మం జిల్లా మంత్రుల ప్రమేయంతో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది. మున్నేరు-పాలేరు లింకు కెనాల్ నిర్మాణం కోసం గార్ల మండలంలో 9.5 కిలోమీటర్ల పొడవున భారీ కాలువ తవనున్నారు. ఈ కాలువ క్రింద చిన్న సన్న కారు పెద గిరిజ రైతులు 350 ఎకరాల వ్యవసాయ సాగు భూములను కోల్పోనున్నారు. ఒక చుక్క నీరు కూడా మున్నేరు పరివాహక ప్రాంత రైతాంగానికి ఇవ్వడం లేదు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం నియోజిక వర్గాలలో 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన మున్నేరు పప్రాజెక్ట్ ను 60 సంవత్సరాలుగా ప్రభుత్వాలు చారిత్రక నిర్లక్ష్యం చేస్తూన్నాయి. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 131.67 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ తేది 24.06.2009న జీవో నెంబర్ 1076 ను విడుదల చేసింది, కానీ మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాన్ని సీతారామ ప్రాజెక్ట్ ఆయకట్టులో కలుపుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాలకు సీత రామ ప్రాజెక్ట్ బాలిపశువుగా మారి మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతానికి సీతారామ జలాలు రాకుండా పోయాయి. సీత రామ ప్రాజెక్ట్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాల్సి వుండగా అదే తప్పిదాన్నియాదాతథంగా కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి, తెలితక్కువ తనానిన్ని తేటతెల్లం చేస్తుంది. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో నిర్మించనున్న "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పాలేరులో వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మున్నేరు ప్రాజెక్టు, "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, తదితర నీటి ప్రాజెక్ట్ ల విషయంలో ఆయా ప్రాంతాల నీటి అవసరాలను,చారిత్రక , భౌతిక, వాస్తవిక అంశాలను వెల్లడించకుండా ఖమ్మం జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఈ ప్రాజెక్ట్ ల పట్ల ఖమ్మం జిల్లా మంత్రుల వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వచ్చే గార్ల మండల ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, నిర్మాణం చేపట్టడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ మరియు చట్టపరమైన ఉల్లంఘన క్రిందకు వస్తుంది. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో పి ఈ ఎస్ ఏ చట్టం ప్రకారం గ్రామసభల ముందస్తు అనుమతి తప్పనిసరి. దీనిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది మున్నేరు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు అందించకుండా, 10 టీఎంసీల నీటిని తరలించడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం. స్థానిక హక్కుల నిరాకరణగా పరిగణించబడుతుంది. 9.5 కి.మీ "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు నిర్మాణం వల్ల సుమారు 350 ఎకరాల సారవంతమైన గిరిజన రైతుల భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. లి పర్యావరణ మరియు సామాజిక ప్రభావం: 350 ఎకరాల సారవంతమైన గిరిజన భూములు కోల్పోవడంపై సరైన సామాజిక, పర్యావరణ ప్రభావ అంచనా జరగలేదు. భూమి కోల్పోవడమే గాక సాగు త్రాగు నీటి అవసరాలు తీర్చకపోవడం తీవ్ర అభ్యంతరకరం. 2009లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవో నెంబర్1076 ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం, మున్నేరు ప్రాజెక్టు కేవలం రాజకీయ వాగ్దానంగానే మిగిలిపోవడం, ఈ ప్రాంత ప్రజల పట్ల పాలకుల వివక్షకు అద్దం పడుతోంది. ఇది ప్రభుత్వాల చారిత్రక నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది. ఇప్పటికే నాగార్జున సాగర్, భక్త రామదాసు మరియు సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీరు అందుతున్న పాలేరు చెరువుకు అదనంగా మున్నేరు నీటిని తరలించడం ప్రాంతీయ అసమానతలకు దారితీస్తుంది. ఈ విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసమాన నీటి పంపిణీకి అవకాశం కల్పిస్తుంది. నీటి హక్కులు: అప్పర్ స్ట్రీమ్ (ఎగువ ప్రాంతం) ప్రజల అవసరాలు తీర్చకుండా లోయర్ స్ట్రీమ్ (దిగువ ప్రాంతం) కు నీటిని తరలించడం అంతర్-ప్రాంతీయ జల సూత్రాలకు విరుద్ధం.మున్నేరు ప్రాజెక్టు నిర్మాణమే ఆ ప్రాంత సుస్థిర అభివృద్ధికి ఏకైక మార్గం ఇన్ని వ్యతిరేకతలు, అభ్యంతరాలు ఉన్నప్పటికి "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, నిర్మాణం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, శంకుస్థాపన చేయడానికి సిద్ధమవుతుండటం స్థానికులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మున్నేరు నదిపై మున్నేరు ప్రాజెక్ట్ (మున్నేరు రిజర్వాయర్) కడితే గార్ల, బయ్యారం మండలాల్లోని వేల ఎకరాలకు నీరు అందుతుంది, కానీ ఆ పనులు పక్కన పెట్టి కేవలం తరలింపు కెనాల్‌పై దృష్టి పెట్టడం వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలను ఎండగాడుతూ స్థానిక ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజాబిష్టం మేరకు "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, ను విరమించుకుంటూ "మున్నేరు - పాలేరు లింక్ కెనాలు, నిర్మాణం కొరకు ఇచ్చిన జీవో ను రద్దు చేసి ప్రభుత్వం తన విజ్ఞతను చాటాలి. మున్నేరు నీటిపై ఆ ప్రాంత ప్రజలకు ఉన్న సహజ సిద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి న్యాయ పోరాటంతో పాటు ప్రజా పోరాటం చాలా అవసరం. మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ కంటే మున్నేరు ప్రాజెక్టు నిర్మాణమే ఆ ప్రాంత సుస్థిర అభివృద్ధికి ఏకైక మార్గ




## భూభారతి సమస్యలను ఎప్పటికి అప్పుడు పరిష్కారం చేస్తున్నాం. రాజంపేట తహసీల్దార్. జానకి వెల్లడి

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా. రాజంపేట మండల తహసీల్దార్ జానకి మాట్లాడుతూ మండలంలో ని గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తులను. పెండింగ్ లేకుండా ఎప్పటికి అప్పుడు పరిష్కారం చేస్తున్నాము రికార్డ్ కలిసి న వాటిని ప్రస్తుతం పరిష్కారం చేస్తున్నాము. సాధాబైనామ దరఖాస్తులు కూడా రికార్డ్ ప్రకారం ఉంటే గ్రామ జీపీవో ల ద్వారా ఎంక్వయిరీ చేయించి వాటిని పరిష్కారం చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కొండాపూర్ జీపీవో సతీష్ మరియు. నాయబ్ తహసీల్దార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## త్రిశూర స్నానం...



కనుల పండగ గా త్రిశూల స్నానం...నేడే అగ్నిగుండాలు...ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి.. ఈ సందర్భంగా శనివారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి త్రిశూల స్నాన ఘట్టం, భక్త జనుల మధ్య వైభవంగా జరిగింది.. అనంతరం మహాశివరాత్రి పురస్కరించుకొని విశేషంగా రుద్ర సహిత చండీ హవనం నిర్వహించి, స్వామివారికి మహా పూర్ణహుతి కలశ ఉద్వాసన, కుంబాభిషేకం నిర్వహించారు.. స్వామి వారి మాట వీధుల్లో అష్ట భైరవార్చన, బలిహరణ నిర్వహించి, స్వామివారి ఖడ్గాలు శూలాలతో పవిత్ర కోనేరుకు చేరుకొని, పుష్కరార్చన గావించి ఋషుల స్నాన ఘట్టం పూర్తి చేశారు.. అనంతరం శాస్త్రం అవసరం వల్ల శరీర రుగ్మతలు దొరుకుతాయని పగాఢ నమ్మకంతో భక్తులు స్వామివారినీ దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ సిబ్బంది, అర్చకులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...




## పూర్వ విద్యార్థికి బియ్యం సహాయం చేసిన. రిటైర్డ్ టీచర్. కిషన్.

మహబూబాబాద్ /ప్రజాగొంతుక. డెస్క్ అనంతరంలోని పూర్వ విద్యార్థినీ కళ్యాణి కడుపెదరికంలో ఇబ్బంది పడుతుండగా ఆ కుటుంబానికి 50 ఎస్త్రం రైస్ బ్యాగ్ టుడే అనంతరంలో విద్య నేర్పిన ప్రధానోపాధ్యాయలు గూగులోతు కిషన్ నాయక్ సార్ గారు ఆర్థిక సాయం చేయడం జరిగింది

## నేడే పట్నం వారం.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ శైవ క్షేత్రమైన నేటి నుంచి మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. జాతరలో మొదటి ఆదివారం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఆలయ పరిసర ప్రాంతాలుకిక్కిరిసిపోయాయి. నేటిఆదివారాన్ని పట్నం వారంగా పిలుస్తారు.ఇందుకోసం ఆలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. క్యూ కాంప్లెక్స్ ముందు భాగంలో తాత్కాలికగా క్యూలైన్లు, చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. మంచినీటిని ఏర్పాటు చేశారు. కొమరవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం కోసం వచ్చిన భక్తులకు లడ్డూలను కూడా ఏర్పాటు చేశారు. ఆలయ వర్గాలు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



## నూతన సర్పంచులు శిక్షణ కార్యక్రమాలకు తప్పకహాజరుకావాలి





కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది జనవరి 17) మెదక్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆర్ట్స్ క్యాంపస్లో సర్పంచుల అవగాహన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పాలనపై పట్టు సాధించే విధంగా ఈనెల 19 నుండి 23 వరకు ఐదు రోజులపాటు 492 మంది సర్పంచులకువిడతల వారీగా శిక్షణ కార్యక్రమాలు. ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.నూతన సర్పంచ్లకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ అధికారాలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, , బాధ్యతలపై, గ్రామసభలు, పంచాయతీ సమావేశాల నిర్వహణను వివరించనున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజారోగ్యంపై అవగాహన .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధుల వినియోగం, చేపట్టనున్న పనులు, పన్నుల వసూళ్లు, సంబంధిత 24 అంశాలపై సుదీర్ఘంగా వివరించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయి..

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో శివాజీ క్రికెట్ క్లబ్ టీం కు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని వివిధ గ్రామాలలో జరిగే క్రీడా పోటీలలో శివాజీ క్రికెట్ క్లబ్ టీం ఒక ఉన్నతమైన ప్రదర్శనంగా కనబడడానికి నాగని ఆంజనేయులు ప్రేమపూర్వకంగా టీ షర్ట్స్ డొనేట్ చేయడం అదేవిధంగా సీనియర్ క్రీడాకారుడు,సీనియర్ అసిస్టెంట్ హైదరాబాద్ మాసబ్ ట్యాంకు బీసీ వెల్ఫేర్ షావుకు యాదగిరి క్రీడాకారులకు ఒక బ్యాటు బహూకరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు అనేవి స్నేహానికి ప్రతిరూపాలని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులతో స్నేహాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాజీ క్రికెట్ క్లబ్ సీనియర్ క్రీడాకారులు నరేష్,కుమ్మరి స్వామి,ఘంటసాల పెంటయ్య,వినోద్,మురళి,అంజి,టీమ్ మెంబర్స్ రమేష్,రవి,తిరుపతి,నరేష్,నర్సిములుమురళి,గణేష్,శ్రీను,వెంకట్,తదితర క్రీడాకారులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శాశ్వత త్రాగునీటీ సాగునీటి సమస్యకు ప్రణాళికలు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజి గూడెం లోశనివారం నాడు దివిస్ పరిశ్రమ సౌజన్యంలో సి.ఎస్.ఆర్ ఫండ్ (1.10 కోట్ల) ఒక కోటి పది లక్షల రూపాయలతో వ్యయంతో చేపట్టబోయే పని పిలాయిపల్లి కాలువ నుండి చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామంలోని



లొద్దికుంట,గంగాదేవి కుంటలకు పైపులైను వేసి లిఫ్ట్ ద్వారా నీటిని తరలించే కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులు దివిస్ కంపెనీ వారు సి.ఎస్.ఆర్ ఫండ్స్ కేటాయింపు చేయడం అభినందనీయమని, మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి సమస్య త్రాగునీటికి శాశ్వత పరిష్కారం కొరకు ప్రణాళికలు రూపొందించి అమలు పరుస్తానని తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడు నియోజకవర్గం అగ్ర భాగాన నిలిపెటట్లు కృషి చేస్తానని తెలిపారు.ఈ కుంట సాధన కమిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో దివిస్ కంపెనీ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెన్ రెడ్డి రాజు ,ఇరిగేషన్ ఈ.ఈ మనోహర్, డి.ఈ కృష్ణ రెడ్డి విద్యుత్ డి.ఈ మల్లికార్జున్ గౌడ్ ,ఏ.ఈ సంతోష్, ఏ.డి పద్మ, ఎం.పీ.డీ.వో సందీప్, స్థానిక మున్సిపల్ ఎక్స్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు, సర్పంచ్, దిగుళ్ల చంద్రయ్య భీమడి ప్రదీప్ జి , రిక్కాల మహేందర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాసరెడ్డి ,పాశం సంజయ్ బాబు ,బోయ దేవేందర్, ఉప్పు భద్రయ్య, ఒక్క శ్రీనాథ్, సర్పంచులు, సుర్వి గౌరి శ్రీనివాస్, గడ్డం సత్తయ్య, దోర్నాల శ్రీనివాస్, దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి ,గుండెబోయిన రవికుమార్, దుబ్బాక ఆకాష్ రెడ్డి ,శశిధర్ రెడ్డి ,లందగిరి భీమయ్య, పాశం కృష్ణ ,గోపనబోయిన మహేష్ ,పాశం శ్రీను ,లాందగిరి యాదయ్య, ఎర్రశంకర్ ,బద్రి బాలరాజు, ఊదరి వెంకటేష్ ,ఎర్ర బుజంగం, గోపనబోయిన బుజంగం ,సుర్కంటి జగన్మోహన్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,దోమటి దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కప్ - 2025 క్రీడలకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి.

ఎంపీడీఓ వీరేశం ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్ - 2025' క్రీడలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు శనివారం నుండి తమ పేర్లను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామ పంచాయితీ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు,ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://య్ట్.వశ్రీఖఅస్త్రుఖఖ.ప్రశీజ.ఱఅ లో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.




# పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం జెడ్పిహెచ్ఎస్ పోత్కపల్లి హైస్కూల్ ఆవరణలో—ూా==×ఎజు- -ూూ×ఎజు కార్యక్రమంలో భాగంగా విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, మహిళలు, గ్రామస్తుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, రైటింగ్ పోటీలు నిర్వహించగా, మహిళా సోదరీమణుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఓదెల ఎంఈఓ రమేష్ సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# గృహజ్యోతి పథకం పేదల పాలిట వరం

సర్పంచ్ ఆయేషా కమాల్.....ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో గల ఖాజీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాస్ మరియు సర్పంచ్ శ్రీమతి ఆయేషా కమాల్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి ఆయేషా కమాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మరియు భట్టి ఆధ్వర్యంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిలోనూ పరుగు తీస్తూ పేద ప్రజలకు అనేక వరాలు అందించిందని అందులో గృహజ్యోతి పథకం పేర్కొనదగినదిగా తెలియజేశారు. ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని దీని వలన పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి అనురాధ ఏఈ మైథిలి ఎస్ ఎల్ ఐ సత్యనారాయణ లైన్మెన్ బాబు సాహెబ్ లైన్మెన్ నాగరాజు లైన్మెన్ కృష్ణ ఉపసర్పంచ్ అక్మల్ గ్రామ పెద్దలు షాహిద్ సూహెబ్,గృహజ్యోతి పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో యువత

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల పరిధిలోగల కలకోట గ్రామంలో మద్యం మత్తులో యువకుడిపై మరో యువకుడు దాడి.తాగిన మైకంలో బీరు బాటిల్ తో యువకుడిపై దాడి ఒకరి తలకు తీవ్ర గాయాలు కోడిపందాల వాటాలు కుదరక ఘర్షణకు దారి తీసిన సంఘటన.గ్రామంలో చెరువుకు దగ్గర్లో అర్ధరాత్రి వరకూ కొనసాగుతున్న బెల్ట్ షాపులు ఇళ్ల మధ్యలోనే బెల్ట్ షాపులు నిర్వహించడంతో మధ్యానికి బానిసవుతున్న చదువుకుంటున్న యువతరాత్రీ-పగలు తేడా లేకుండా మద్యం తాగి వీధుల వెంట సంచరిస్తున్న కొంతమంది యువకులు ఏ క్షణం ఏం జరుగుతుందో అని బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న స్థానిక ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందంటున్న స్థానికులు శుక్రవారం రాత్రి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి ఇదిలా ఉండగా గత వారం రోజుల క్రితం చింతకాని మండలం నాగిలిగొండలో కోడి కత్తితో పొడిచి పరారైన వ్యక్తీ ఇదే గ్రామంలో తలదాచుకుంటున్నట్లు గ్రామస్తుల విశ్వసనీయ సమాచారం...




# వివిద పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో 88 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు,సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# శనీశ్వర స్వామి దేవాలయంలో పూజలునిర్వహించిన గోపాల్ రెడ్డీ

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు వికారాబాద్ జిల్లా మోహిన్ పేట మండలం వెనుక తల గ్రామం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డీ శనిశ్వరి స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించారు శనైశ్చర అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ సర్పంచ్ అలివేలమ్మగోపాల్ రెడ్డీ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాస్త్రోక్తంగా జరిగిన ఈ అభిషేక మహోత్సవంలో అలివేలమ్మ గారితో పాటు వారి కుమార్తె మంద పుష్పలత మరియు మనవరాలు శ్రీ సాహితీ కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి తైలాభిషేకం, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అలివేలమ్మ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, శనీశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

# సూర్యాపేటలో ఘనంగా తీన్మార్‌మల్లన్న జన్మదినవేడుకలు

బహుజన రాజ్యం స్థాపనే ధ్యేయంగా మెజార్టీ కులాలు కృషి చేయాలి టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17)సూర్యాపేట:బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని టీఆర్పీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వట్టె జానయ్య యాదవ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహు జనుల కు రాజ్యాధికారం సాధించటం కోసమే టిఆర్పీ ఏర్పడిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటిచేసి ఘన విజయం సాధించారని, అలాగే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై శాసనమండలి లో నిరంతరము ప్రశ్నిస్తున్నారని బహుజనులకు అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడానికి అందరం ఐకమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏడు దశాబ్దలకు పైగా అధికారానికి దూరంగా బహుజన కులాలు ఉన్నారని బహుజన కులాలతో అధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న టిఆర్పీ పార్టీ ఏర్పాటు చేశారని సమాజంలో సింహభాగం ఉన్న మెజార్టీ కులాలు 2028లో బహుజన రాజ్య స్థాపనే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, బొమ్మగాని సైదులు గౌడ్, కుంభం వెంకన్న,ఆవుల అంజయ్య యాదవ్, సైదులు, ఏశబోయిన మల్లేష్ యాదవ్, నేలచర్ల మధు ప్రజాపతి, పిడమర్తి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం18 జనవరి2026



# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17) సూర్యాపేట: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రములో శని వారం టిఆర్పీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్పీ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాల స్వాతంత్ర పోరాటంలో బహుజన కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకుల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా తీన్మార్ మల్లన్న నాయకత్వం బహుజన రాజ్య స్థాపన ధ్యేయంగా టిఆర్పీని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ తరుణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఐక్యమై 2028లో తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి కావాలనే దృఢ సంకల్పంతో బహుజన కులాలు కృషి చేయాలని అన్నారు. తీన్మార్ మల్లన్నకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు యగ్గడి మురళి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరహరి, ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్, యల్లావుల కోటేష్, మధు వర్మ, యగ్గడి రంగయ్య, వరికల్లు సైదులు, జాల నాగరాజు, కొమ్ము నాగరాజు, అమృతం, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క--సారాలమ్మ జాతర ఏర్పాట్ల పై అధికారులతో తహసీల్దార్ సమీక్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఈ నెల 28 నుండి 30 వరకు జరగనున్న సమ్మక్క--సారాలమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లపై తహసీల్దార్ దీరజ్ కుమార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
శనివారం ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో దేవాదాయ శాఖ, జాతర కమిటీ, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పరిశుభ్రత, రహదారి సదుపాయాలు, పార్కింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందం, అంబులెన్స్ సదుపాయం, పోలీస్ భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక అమలు చేయాలని, రహదారులపై గుంతలు, అవరోధాలు తొలగించాలని సూచించారు.జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం ఈవో సదయ్య, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంజనేష్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రాజన్న, కొలనూరు శ్రీనివాస్, హరిపురం జీపీ కార్యదర్శి భాస్కర్, మడక జీపీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# 23 వ వార్డు కౌన్సిలర్‌రేసులోయువ నాయకుడుకండెం వంశీకృష్ణ..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా. ప్రజా సేవ చేయడానికి వస్తున్న జర్నలిస్ట్ వంశీకృష్ణ. ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధిస్తా సేవకుడిగా అందుబాటులో ఉంటా.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 23వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని వార్డు ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే వార్డు రూపురేఖలు మార్చి అభివృద్ధి చేస్తానని వైశ్య బిడ్డ కండెం వంశీ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ నాయకుడిగా కాకుండా సేవకుడి గా పని చేస్తానని వంశీ తెలిపారు. ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై అవగాహన ఉందని 23వ వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. జనరల్ బరిలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించి ఆచరించాలని ఆయన కోరారు. పైసలకు ప్రలోభాలకు లొంగకుండా నాయకుడిగా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజాసేవ చేయడంలోనే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు



# హమాలీ సంఘం కుఆర్థికసహాయం అందించిన మబ్బు పరశురామ్

ప్రజాగొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: మండలంలోని కళ్లెం గ్రామం లోని హమాలీ సంఘము కమిటీ వారికీ ఈ నెల 18 వ తేదీన జరుగుతున్న అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల కు హాజరువుతున్న సందర్భంగా క్షేమంగా వెళ్లి రావాలని వారికి దళితరత్న,అంబేద్కర్ జాతీయ అవార్డుల గ్రహీత మబ్బు పరశు రామ్(లెక్చరర్) 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో హమాలీ సంఘము నాయకులురవి,రాజు,అబ్బయ్య,నర్సయ్య, కనకరాజు,పరశురాములు, మహేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్బంగా పండ్లు,బ్రెడ్ పంపిణి

-- తెలంగాణ భవిష్యత్తు సిఎం తీన్మార్ మల్లన్న-- టీఆర్పీ జిల్లా కార్యదర్శి చిర్ర వీరాస్వామి ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా లింగాల గణపురం మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని రాజరాజేశ్వరి అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి మాట్లాడుతూ మల్లన్న ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అవ్వాలని పేదవారి బతుకులు మార్చాలని ఆశిస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం అనునిత్యం తపన పడే మల్లన్న ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రజలకోసం తన గళం గట్టిగా విప్పుతున్నాడని, మల్లన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని అన్నారు.కార్యక్రమం లో లింగాలఘణపురం పార్టీ అధ్యక్షులు శాడ నరేష్,ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సిములు, కేమిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జీలకుంటలో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట కార్యక్రమం




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి రవీందర్ ఏఈతో పాటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న కరెంటు అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, లైన్లకు సంబంధించిన ఇబ్బందులపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామంలో త్వరలో జరగబోయే సమ్మక్క జాతరకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని సమ్మక్క కమిటీ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రామంలోని అన్ని వాడలను సందర్శించి అక్కడి కరెంట్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి ఏడి రవీందర్ ఏఈను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రౌతు మనోజ్ క్రాంతి వీర్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, సమ్మక్క కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



-మల్దకల్ మండల్ ఎస్సై కొండ శ్రీహరి జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రం లోని నేడు ప్రజా దర్బార్ తెలుగు దినపత్రిక క్యాలెండర్ మల్దకల్ మండల్ ఎస్సై కొండ శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్రికా రంగం సమాజానికి మరియు ప్రజలకు మధ్య సంధాన కర్తగా కీలక పాత్ర అన్నా రు. మరియు మండలంలో ప్రజా దర్బార్ తెలుగు దినపత్రిక ముందు ముందు అభివృద్ధి పరచాలని అన్నారు

# రెండుబైకులుఢీకొనివ్యక్తికి గాయాలు



ప్రజా గొంతుక (జనవరి 17) కాల్వ శ్రీరాంపూర్ : రెండు ద్విచక్ర వాహనం ఢీకొని, వ్యక్తికి తీవ్ర గాయాలు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి,మంగపేట, గ్రామాల మధ్యన రెండు ద్విచక్రవాహలు ఢీకొని పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బల్మూరి రమేష్ రావు అనే వ్యక్తికి, ఒక చెయ్యి వేళ్ళు విరిగినట్లు, అలాగే కుడి కాలుకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు 108 సమాచారం ఇవ్వగా, 108 సిబ్బంది మహేందర్, రాజేందర్, వైద్యం కోసం పెద్దపల్లి ప్రభుత్వ హాస్పటల్ తరలించినట్లు వారు తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పుష్య మాస కృష్ణ పక్ష త్రయోదశి ఘడియలుమాస శివరాత్రి సందర్భంగా పాత చర్ల శివాలయంలో ఉమా రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం మరియు బిల్వ దళములతో శివ అష్టోత్తర పూజ ఘనంగా జరిగింది.సాయంత్రం ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణం కనుల పండుగగా జరిగింది.మరియు సాయంత్రం ఉమా రామలింగేశ్వర స్వామి చర్ల మండలవీధుల గుండా ఘనంగా ఊరేగింపు జరిగింది.ఈ కార్యక్రమంలో.ఆలయ కమిటీ గుత్తుల శ్రీనివాసరావు.జల్దానిగోగిరాజు.ముదిగొండ సతీష్. మరియు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనితీర్థప్రసాదాలు.స్వీకరించి.ఊరేగింపు జయప్రదం చేశారు.



# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం

జగిత్యాల జిల్లా జనవరి 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తన పార్టీ శ్రేణులతో కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ధ్వారా సుమారు 100 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ .నిరుపేదల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా 100మందికి అన్నదానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల అధ్యక్షులు సుంకెట మౌనిక, మహిళా పట్టణ అధ్యక్షులు క్యాతం లావణ్య,జోరిగే శ్రీనివాస్,సురేష్, అమ్మచారిటేబుల్ ట్రస్ట్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్
### జాయింట్ యాక్షన్ కమిటీ టీవీఏ ఈ జే ఏ సి



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల పరిధిలో ఆర్.బిఫంక్షన్ హాల్ లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీజన్ కార్మికుల సమావేశం నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటించింది.సంవత్సరాలుగా విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత, వేతనాల సవరణ, పని భారం, ప్రమాద భీమా, సేవా నియమాల స్పష్టత వంటి కీలక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, చర్చలు జరిగినా, ఇప్పటివరకు సరైన పరిష్కారం లభించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల కమిటీలు వేసి కార్యాచరణ రూపొందించనున్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఐక్యంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని కమిటీ పిలుపునిస్తోంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని టీవీ ఏఈ జెఏసి డిమాండ్ చేస్తోంది.తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని తాజాగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.జిల్లా కమిటీ -- నూతన పదవీధారులుచైర్మన్: వేను మోహన్ కన్వీనర్:ఎస్.కే. అన్వర్శ్రీనివాస్కో-కన్వీనర్:ఎస్.కే. సైదులు జాయింట్ సెక్రటరీలు:టి. రామకృష్ణకొత్తగా ఎన్నికైన జిల్లా కమిటీ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తుందని,అలాగేజరగనున్న సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేస్తుందని ప్రకటించింది.



## తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం

జగిత్యాల జిల్లా జనవరి 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్బంగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తన పార్టీ శ్రేణులతో కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ధ్వారా సుమారు 100 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా రజిత మాట్లాడుతూ .నిరుపేదల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్బంగా 100మందికి అన్నదానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల అధ్యక్షులు సుంకెట మౌనిక, మహిళా పట్టణ అధ్యక్షులు క్యాతం లావణ్య,జోరిగే శ్రీనివాస్,సురేష్, అమ్మచారిటేబుల్ ట్రస్ట్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాఘ అమావాస్య జాతరకు ఏర్పాట్లు పూర్తి మద్దికుంట బుగ్గ రామ లింగేశ్వ ర స్వామి ఆలయం

ప్రజాగొంతుక. రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామం లో కొలువైన బుగ్గ రామ లింగేశ్వర స్వామి భక్తుల కొంగు బంగారం మాఘ అమావాస్య జాతరకు ముస్తాబయ్యారు. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య సందర్భంగా ఇక్కడ నిర్వహించే జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ జాతరను పురస్కరించుకుని పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, ప్రత్యేక పూజలు, అలంకరణలు చేపట్టారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. జాతరను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు.

వార్డుల వారిగా వివరాలు
1వ వార్డు జనరల్
2 వ వార్డ్ బీసీ మహిళ
3వ వార్డ్ జనరల్ మహిళ
4 వ వార్డ్ ఎస్సీ జనరల్
5 వ వార్డ్ జనరల్
6 వ వార్డ్ జనరల్ మహిళ
7 వ వార్డ్ జనరల్ మహిళ
8 వ వార్డ్ ఎస్సీ జనరల్
9వ వార్డ్ బీసీ జనరల్
10వ వార్డ్ జనరల్ మహిళ
11వ వార్డ్ జనరల్
12వ వార్డ్ బిసి జనరల్
13వ వార్డ్ బీసీ మహిళ
14వ వార్డ్ జనరల్ మహిళ
15వ వార్డ్ జనరల్ మహిళ
16వ వార్డ్ బీసీ మహిళ
17వ వార్డ్ ఎస్సీ మహిళ
18వ వార్డ్ ఎస్టీ జనరల్
19వ వార్డ్ జనరల్
20వ వార్డ్ బీసీ జనరల్

## జాతీయ ప్రతిభా పురస్కారానికి పోతుగంటి వీరాచారి ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17) సూర్యాపేట: ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో.. ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ సాహిత్య, సంస్కృతిక,సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సాహితీ సంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,కవి,రచయిత, సామాజిక కార్యకర్త. పోతుగంటి వీరాచారి, తెలుగు భాషా,సంస్కృతి,సాంప్రదాయాల,అభివృద్ధికి సాహిత్యం ద్వారా కృషి , అక్షర సేవలను,సాహిత్య,సంస్కృతిక తపనను సుజనాత్మక ప్రతిభను గుర్తించి అభినందిస్తూ సాహితీ సంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయఅధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆహ్వానశీ పంపినట్లు, పోతుగంటి వీరాచారి తెలిపారు. వీరాచారి ఇప్పటివరకు రెండు సంకలనాలు, శతాధిక సన్మానాలు, 15 పైగా బిరుదులు 15 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. వీరాచారి పలు జాతీయ,అంతర్జాతీయ,రాష్ట్రస్థాయి, సాహితి వేదికలపై కవిత గానం చేశారు. జనవరి 21వ తేదీన బుధవారం ప్రతిభా పురస్కారం అందుకుంటున్న నేపథ్యంలో వీరాచారిని పలువురు సాహిత్య వేత్తలు, సాహితీ అభిమానులు అభినందించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం -- ఒకరి మృతి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఃఓదెల మండలంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుంపుల గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న కాల్వశ్రీరాంపూర్ ప్రధాన రహదారి మూలమలుపు వద్ద బైకు, ట్రాలీని ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం మేరకు బైకుపై ఒంటరిగా ప్రయాణిస్తున్న వ్యక్తి వేగంగా వచ్చిన ట్రాలీని తప్పించుకోలేక బలంగా ఢీకొన్నట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు బైకు పూర్తిగా ధ్వంసమవగా, ప్రయాణికుడు తీవ్ర గాయాలపాలై సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచారు.స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడిని కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## లాటరీ పద్ధతిలో మున్సిపల్ మహిళా రిజర్వేషన్ వార్డుల ఖరారు జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులను లాటరీ పద్ధతిలో ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు, డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ వార్డు, డివిజన్‌లను రిజర్వేషన్ వారీగా కేటాయించే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా లాటరీ విధానంలో పూర్తి చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 124 వార్డులు ఉండగా, వాటిలో 50 శాతం మహిళలకు కేటాయించామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని తెలిపారు.పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో వార్డు సంఖ్యలో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీట్లను రిజర్వ్ చేశామని అన్నారు. రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ సీట్లు, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ సీట్ల కేటాయింపులు చేపట్టామని తెలిపారు.పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో రోటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండంలో వార్డుల సంఖ్య పెరిగినందున కొన్ని రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్సీలకు రామగుండంలో 13, పెద్దపల్లిలో 4, మంథనిలో 2, సుల్తానాబాద్‌లో 2, ఎస్టీలకు రామగుండంలో 1, పెద్దపల్లిలో 1, మంథనిలో 1, సుల్తానాబాద్‌లో 1, బీసీలకు రామగుండంలో 16, పెద్దపల్లిలో 13, మంథనిలో 3, సుల్తానాబాద్‌లో 4 స్థానాలు రిజర్వ్ అయినట్లు తెలిపారు.అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీల వార్డుల వారిగా రిజర్వేషన్ వివరాలను ప్రకటించి, లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ముస్లిం మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం.

ప్రజా గొంతుక( జనవరి 17) కాల్వ శ్రీరాంపూర్ : మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచ్,ఉప సర్పంచ్ లకు, ప్రజా ప్రతినిధులకు, శ్రీరాంపుర్ మండల మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులకు శాలువాతో సన్మానం చేశారు ఈ సన్మాన కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ శాఖ అధ్యక్షులు ఆపిజోద్దిన్ (గోరిమియా ) ఎండి పకీర్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి మునీర్,ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీమ్, మాజీ మైనార్టీ కో ఆప్షన్ మెంబర్ ఎండి ఇబ్రహీం, రహీం,ఖదీర్, తాజ్, ఖదీర్, రసూల్,హుస్సేన్, వీరి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆయా గ్రామపంచాయల సర్పంచ్, ఉపసర్పంచ్,మాజీ ప్రజాప్రతినిధులను,శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకముందు ధార్మిక సభ నిర్వహించి ముస్లిం సోదరులకు దిశ నిర్దేశం చేశారు.




## పోరు దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన వట్టే జానయ్య యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17)సూర్యాపేట: తెలంగాణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే కళాకారుల పోరుదీక్షను జయప్రదం చేయాలని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని టిఆర్పి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి, రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిరంజీవి తో కలిసి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆటతో పాటతో ప్రజలను చైతన్యం చేసిన మాకు పాలకులు అన్యాయం చేశారని వ్యాఖ్యానించారు. సంస్కృతిక సారధిలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా హలో కళాకారుడా చలో ఇందిరాపార్క్ కళాకారుల పోరుదీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కంకణాల అంజి, ములకలపల్లి సంతోష, కోశాధికారి మల్లెపాక లింగయ్య, సీనియర్ కళాకారులు మామిడి శ్రీను, జల్లా సువర్ణ, పొడపంగి దేవయ్య, ఐతబోయిన వెంకన్న, ఇరుగు వెంకన్న, కంచి సరిత, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం18
జనవరి2026



## సీఎం కప్ పోటీల అవగాహన టార్చ్ ర్యాలీ ప్రారంభించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

ప్రజా గొంతుక జనవరి 17 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి మండలంలో ముకమామిడి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ క్రీడా పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని ముకమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.ముకమామిడి గ్రామ పంచాయతీ లో గల యుపిఎస్ గుట్టగూడెం పాఠశాలలు లో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.క్రీడలు యువతను శారీరకంగా మానసికంగా బలంగా తీర్చిదిద్దుతాయనీ గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు యువకులు క్రీడలవైపు ఆసక్తి చూపించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.సీఎం కప్ లాంటి పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రు, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మరియు పంచాయితీ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు...

## ▪కాంగ్రెస్ కార్యకర్తకు ఘన నివాళులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రే లక్ష్మయ్య మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్, మండల నాయకులు కోడూరి మహాత్మ చారి, గుర్రపు బాలరాజు, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్త కర్రే లక్ష్మయ్య మృతి చెందారని తెలిసినా వెంటనే వారి స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, మేమున్నామని మనోధైర్యాన్ని నింపి, పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం జరిగిన సమాచారం తెలుసుకొని మరి పాల్గొని పార్టీ జెండా మోసిన కార్యకర్త అని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి ఎంతో తీరని లోటు అని భావోద్యానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఆ కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కర్రె నరేష్ , కొండా హరికృష్ణ ,జంగిటి సిద్ధులు ,కర్రె ప్రశాంత్,కనక విజయ్, అల్వాల ఉప్పలయ్య, రాగిశెట్టి కిషన్, నీల మల్లేష్,దాచేపల్లి రాజయ్య, అఖిల్ మాల,బల్లపు యాదగిరి.బొమ్మనే రాజయ్య,అవధూత శ్రీను,బండారి మల్లయ్య, కర్రే రవి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు